

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

- ప్రజావాణి లో 52 దరఖాస్తులను స్వీకరణ

- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

నవంబర్ 9 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి '

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు.సోమవారం, ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో విద్యార్థులను స్వీకరించారు.

వివరాలు 2లో



మంగళవారం 10 నవంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:08



రైతులు పంటల మార్పిడిపై దృష్టి పెట్టాలి

- నీటి లభ్యతను బట్టి పంటలు సాగు చేయాలి..

పశుసంపదను పెంచుకోవాలి

- మెదక్ జిల్లా తాగునీటి అవసరాలకు సింగూరు జలాల

వినియోగానికి ప్రాధాన్యత ఇస్తాం- రాంచంద్రాపూర్‌లో

సమగ్ర పశుసంవర్ధక శిబిరంలో

మంత్రి వివేక్ వెంకటస్వామి



నవంబర్ 9 మెదక్ జిల్లా బ్యూరో

ప్రజాజ్యోతి :

ఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జలమట్టాలు తగ్గుతున్న నేపథ్యంలో రైతులు పంటల మార్పిడిపై దృష్టి పెట్టాలని, నీటి లభ్యతను బట్టి పంటలు సాగు చేయాలని శక్తి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. వ్యవసాయంతో పాటు పశుపోషణను అభివృద్ధి చేసుకోవడం ద్వారా రైతులు అదనపు ఆదాయ మార్గాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మిగతా 2 లో

ఓటరు జాబితాలో పేరు గల్లంతైన అర్హులైన ఓటర్లకు మరో అవకాశం



- అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు

హక్కు కోల్పోకుండా చర్యలు

- జిల్లా ఎన్నికల అధికారి,

-కలెక్టర్ ప్రతిమా సింగ్

నవంబర్ 9 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ ఐఆర్)-2026లో భాగంగా గైర్హాజరు (ఆబ్సెంట్), వలస వెళ్లిన (షిఫ్టెడ్), మరణించిన (డెడ్), డూప్లికేట్ (డూప్లికేట్)గా గుర్తించి, ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు చేర్చని అర్హులైన ఓటర్లకు భారత ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించి నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిమా సింగ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మిగతా 2 లో



నూతన ఈవీ (జుఎ) వాహనాల షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే మాణిక్ రావు

జహీరాబాద్, నవంబర్ 09(ప్రజా జ్యోతి న్యూస్)

పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ వాహనాల (జుఎ ఎవప్త్రఅఎశ్రీవం) షోరూంను జహీరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కొనింటి మాణిక్ రావు గారు, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మాజి ఆలయ చైర్మన్ నరసింహ గౌడ్,తో కలిసి ప్రారంభించారు. మిగతా 2 లో

రైతులు పంటల మార్పిడిపై దృష్టి పెట్టాలి

మొదటిపేజీ తరువాయి

మెదక్ జిల్లా ప్రజల తాగునీటి అవసరాలకు సింగూరు జలాలను వినియోగించే అంశానికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. సోమవారం మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం రాంచంద్రాపురం గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమగ్ర పశుసంవర్ధక శిబిరంలో మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డితో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పశువులకు, గొర్రెలకు గాలికుంటు వ్యాధి నివారణ, నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. జిల్లాలో పశువులు, గొర్రెలు, మేకలకు అందుతున్న వైద్య సేవలపై పశువైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గొర్రెల కాపరులు మంత్రికి గొర్రెను బహూకరించారు.ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రకృతి వైపరీత్యమని, ప్రకృతి వైపరీత్యాలను ఎవరూ నియంత్రించలేరని, అయితే ముందస్తు జాగ్రత్తలతో వాటి ప్రభావాన్ని తగ్గించుకో వచ్చని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు తగ్గుముఖం పట్టాయని, భూగర్భ జలమట్టాలు పడిపోతున్నాయని అన్నారు. ఇప్పటికే భూగర్భ జలమట్టాలు సుమారు మూడు మీటర్లు తగ్గినట్లు అధికారులు అంచనా వేస్తున్నారని, రానున్న రోజుల్లో మరింత తగ్గే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 35 లక్షల బోర్‌వెల్స్ ఉన్నాయని, అక్టోబర్ నెలలోనే 20 వేల మెగావాట్ల విద్యుత్ వినియోగం జరిగిందని మంత్రి తెలిపారు. రైతులు నీటిని, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. వరి సాగుకు అధికంగా నీరు, విద్యుత్ అవసరమవుతాయని, నీటి లభ్యత తగ్గుతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలని అన్నారు. రైతులు ఇప్పటి నుంచే పంటల మార్పిడిని చేపట్టకపోతే వచ్చే యాసంగి సీజన్‌లో నీటి కొరత కారణంగా పంట నష్టాలు ఎదురయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పరిగణించాలని కోరారు. రాష్ట్ర రైతులను ఆదుకునేందుకు అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష ప్రతినిధి బృందాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసి సహాయం కోరుతామని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులకు ఎదురయ్యే నష్టాలను తగ్గించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.తన తండ్రి కాకా వెంకటస్వామి ఈ ప్రాంతానికి సాగునీరు అందించేందుకు గతంలో ఎంతో కృషి



చేశారని మంత్రి గుర్తుచేశారు. ప్రాణహిత ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతానికి సాగునీరు అందించాలన్నది ఆయన కల అని తెలిపారు. ప్రాజెక్టు కోసం గతంలో సుమారు రూ.11 వేల కోట్ల మేర ఖర్చు జరిగిందని పేర్కొన్నారు. ప్రాణహిత ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరపాల్సిన అవసరం ఉందన్నారు.మహారాష్ట్ర 150 మీటర్ల నీటి మట్టానికి అంగీకరిస్తే ఈ ప్రాంతానికి సాగునీరు అందించే అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. ఈ విషయంలో తెలంగాణ బీజేపీ ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు సమష్టిగా కృషి చేయాలని కోరారు. సాగునీటి సమస్య రాజకీయాలకు అతీతమైన అంశమని, రైతుల ప్రయోజనాలే ప్రధానంగా అందరూ కలిసి పనిచేయాలని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీటిని పంపింగ్ చేయాలన్న ప్రతిపాదనలపై స్పందిస్తూ.. ప్రాజెక్టులో పంపింగ్, నీటి నిల్వ, విద్యుత్ అవసరాలు, సాంకేతిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ప్రాజెక్టు మరమ్మతులకు అవసరమైన సాంకేతిక పరీక్షలు, బోర్‌వెల్స్ పరిశీలన పూర్తయ్యాక తదుపరి చర్యలు చేపట్టే అవకాశం ఉంటుందని వివరించారు.సింగూరు జలాల వినియోగంపై స్థానిక ప్రజాప్రతినిధులు చేసిన విజ్ఞప్తులను పరిశీలిస్తామని మంత్రి తెలిపారు. ఈ అంశంపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో మాట్లాడి మెదక్ జిల్లా అవసరాలకు ప్రాధాన్యత ఇచ్చేలా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. జిల్లా ప్రజలకు తాగునీటి కొరత లేకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని భరోసా ఇచ్చారు.సమగ్ర పశుసంవర్ధక



శిబిరాల ద్వారా పశువులకు వైద్య సేవలు అందించడంతో పాటు రైతులకు పశుపోషణపై అవగాహన కల్పించడం అభినందనీయమని మంత్రి తెలిపారు. వ్యవసాయంతో పాటు పశుపోషణను ఆదాయ వనరుగా అభివృద్ధి చేసుకోవాలని రైతులకు సూచించారు.

మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు మాట్లాడుతూ..

కేంద్ర ప్రభుత్వం పశుసంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతోందని, నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ ద్వారా గ్రామాల్లో పశు సంపదను పెంచేందుకు, గాలికుంటు వ్యాధి నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మెదక్ జిల్లా ప్రజలకు మంచినీటి కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..

పశుసంపద పెంపుతో పాటు పాల ఉత్పత్తి, ఇతర పశుసంవర్ధక ఉత్పత్తులను పెంచాలని కోరారు. . పశువులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, రాంచంద్రాపూర్ సర్పంచ్ గీతా నరేందర్, నర్సాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీ రాజు యాదవ్, నర్సాపూర్ ఆర్డీవో రామకృష్ణ, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఆదిత్య వర్మ, ఉప సర్పంచ్ నవీన్, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, పశుపోషకులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో పేరు గల్లంతైన అర్హులైన ఓటర్లకు మరో అవకాశం

మొదటిపేజీ తరువాయి

ఈ అవకాశాన్ని వినియోగించుకొని సంబంధిత ఓటర్లు తమ వివరాలతో కూడిన ఎలక్ట్రోరల్ ఫారాలను తిరిగి పూరించి, సంబంధిత బి ఎల్ ఓకు సమర్పించాలన్నారు.గైర్హాజరు, వలస, మరణం, డూప్లికేట్‌గాగుర్తించినప్పటికీ ఎలక్ట్రోరల్ ఫారాలు అందని ఓటర్ల బూత్‌వారీ జాబితాలను సంబంధిత పోలింగ్ కేంద్రాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, పట్టణ స్థానిక సంస్థల కార్యాలయాలు, ఇతర ముఖ్యమైన బహిరంగ ప్రదేశాల్లో మరోసారి ప్రదర్శించడం జరుగుతుందన్నారు.ఓటరు నివాసం మారకుండా అదే ప్రాంతంలో ఉన్నట్లయితే, గతంలో ఎలక్ట్రోరల్ ఫారం సమర్పించకపోవడానికి గల కారణాలను పేర్కొంటూ, నిర్దేశిత అనుబంధం-బి (ఎ నేక్స ర్ -బి) ప్రకటనతో పాటు పూర్తి చేసిన, సంతకం చేసిన ఫారాన్ని సంబంధిత ఈ ఆర్వో/ఏ ఈ ఆర్ ఓ/బి ఎల్ ఓకు స్వయంగా (లేదా) కుటుంబంలోని వయోజన సభ్యుల ద్వారా అందజేయవచ్చన్నారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా చూడడంతో పాటు, డూప్లికేట్ ఓటరు నమోదుకు అవకాశం లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు.

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

మొదటిపేజీ తరువాయి

సోమవారం 52 దరఖాస్తుఎ లనుస్వీకరించారు.అందులో భూ భారతి 17, ఇందిరమ్మ ఇండ్లు 11,పెన్షన్01, ఇతర 23 మొత్తం 52 .ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిశీలించి పరిష్కరించాలని దరఖాస్తులకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నూతన ఈవీ (జుఎ) వాహనాల షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే మాణిక్ రావు

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటి ఆధునిక కాలంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం ఎంతో ప్రాధాన్యత సంతరించు కుంటోందని, పెరుగుతున్న ఇంధన ధరలు, కాలుష్య సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాల వైపు మొగ్గు చూపాలని సూచించారు. ఈవి (జుఎ) వాహనాల వల్ల కలిగే ప్రయోజనాలు, తక్కువ నిర్వహణ ఖర్చులు, పర్యావరణానికి కలిగే మేలుపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని షోరూం నిర్వాహకులకు సూచించారు.ఈవీ వాహనాల వినియోగం పెరగడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు దోహద పడుతుందని వారు పేర్కొన్నారు.



ఎంపీ రఘునందన్ రావు గారికి వివాహ ఆహ్వాన పత్రిక అందజేత

కొల్చారం, నవంబర్09(ప్రజా జ్యోతి)

మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు గారిని మర్యాదపూర్వకంగా కలిసి, కొల్చారం గ్రామానికి చెందిన పల్వంచ సబిత--శ్రీధర్ గౌడ్ దంపతుల కుమార్తె వివాహ శుభకార్యానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు గారిని కలిసి వివాహ వేడుకకు ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్వంచ రాజేందర్ గౌడ్, మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ , కొల్చారం మండల బీజేపీ అధ్యక్షులు పంతులు హరీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రికను స్వీకరించిన ఎంపీ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.



కౌడిపల్లి లోని ఇందిరమ్మ ఇళ్ళల్లో దీపావళి సంబరాలు

కౌడిపల్లి నవంబర్ 09 ప్రజా జ్యోతి:

ఇళ్లు కట్టుకోవడం అనేది ప్రతి ఒక్క ఆడపడుచు ఇంటి కల ఆ కలను ఇందిరమ్మ ఇండ్ల రూపంలో కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చింది. ప్రతి గ్రామంలో ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్ల లో దీపావళి పండుగను ప్రతి ఆడపడుచు ఆనందంగా, జరుపుకుంటుంది. అని కౌడిపల్లి గ్రామ సర్పంచ్,మండలం సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు,జిల్లా ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ అన్నారు మీడియా తో మాట్లాడుతూ ఈరోజు దీపావళి సందర్భంగా వంజరి రాణి,చంద్రకళ, రాజం ప్రవళిక ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి పండుగను కౌడిపల్లి పంచాయతీ పాలక వర్గం ,గ్రామస్థులు, లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి జరుపుకోవడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్వేత మల్లికార్జున్, వార్డు సభ్యులు మాధవి మహేష్, లక్ష్మీ శరత్, దేవేందర్, కరోబర్ ఎల్లం, నాయకులు తిరుమలేశ్,వెంకటేశ్వర రావు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.





మార్షల్ ఆర్ట్స్ లో వెల్మకన్న పాఠశాల విద్యార్థి జాతీయ స్థాయి ప్రతిభ

కౌడిపల్లినవంబర్ 09 ప్రజా జ్యోతి:

ఈ నెల 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు డిల్లీలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్.జి.ఎఫ్) ఆధ్వర్యంలో మార్షల్ ఆర్ట్స్ లోని థాంగ్-టా అండర్ 17- కేటగిరీ 56 విభాగంలో వెల్మకన్న పాఠశాల విద్యార్థి ఆర్.గణేష్ , 8 తరగతి జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నందున సోమవారం వెల్మకన్న గ్రామ సర్పంచ్ శివనీల సతీష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరోజ =. గణేష్ ను శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ వెల్మకన్న పాఠశాల విద్యార్థి రాష్ట్ర స్థాయిలో ఎంపికై జాతీయ స్థాయి పోటీలో డిల్లీలో పాల్గొనడం వెల్మకన్న గ్రామానికి, పాఠశాల కు గర్వించ తగ్గ విషయం, సంతోషం వ్యక్తం చేస్తున్నాం అన్నారు. ఇంకా మరెన్నో విజయాలు సాధించాలని కోరుతూ విద్యార్థి ప్రతిభ ను జాతీయ స్థాయిలో తీసుకెళ్లడానికి కారణమైన పూర్ణ చందర్ పి డి సార్ ను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేంద్ర ప్రసాద్,లింగమయ్య, జాని, మౌనిక, సల్మా, చంద్రశేఖర్,వెంకటేశం,స్వామి,శాంత కుమారి,జ్యోతి, చంద్రమణి, మొగులయ్య,యాదగిరి విద్యార్థులు పాల్గొన్నారు.





గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

- ఆర్డిఓ రమాదేవి

నవంబర్ 9 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

మెదక్ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో సోమవారం ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి (ఈఆర్ఓ) మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డిఓ) డా. కె. రమాదేవి ఆధ్వర్యంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి జారీ చేసిన తాజా సూచనలు, మార్గదర్శకాల మేరకు ఏ ఎస్ డి డి ఓటర్ల పునఃపరిశీలన ప్రక్రియపై చర్చించారు. ఈ సందర్భంగా డా. కె. రమాదేవి మాట్లాడుతూ, ఏ ఎస్ డి డి ఓటర్ల పునఃపరిశీలన ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించేందుకు రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్ల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు. బి ఎల్ ఏ లు క్షేత్రస్థాయిలో సంబంధిత వివరాలను పరిశీలించి, ధృవీకరణ ప్రక్రియలో అధికారులకు సహకరించాలని సూచించారు. సీ ఈ ఓ తెలంగాణ సూచనల మేరకు ఎన్ ఎక్స్ సర్-ఏ, ఎన్ఎక్సర్-బి, ఎన్ ఎక్స్-సి లలో పేర్కొన్న వివరాల ప్రకారం ఏ ఎస్ డి డి ఓటర్ల పునఃపరిశీలనకు సంబంధించిన చర్యలను చేపట్టాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన ముఖ్యమైన గడువులను తెలియజేశారు: ఏ ఎస్ డి డి ఓటర్ల పునఃపరిశీలన: నవంబర్ 21వ తేదీ చివరి గడువు. క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాల పరిష్కారం నవంబర్ 26వ తేదీ చివరి గడువు. తుది ఓటర్ల జాబితా ప్రచురణ: నవంబర్ 30వ తేదీ. నిర్దేశించిన గడువులను దృష్టిలో ఉంచుకుని, అన్ని రాజకీయ పార్టీలు తమ బి ఎల్ ఏ ల ద్వారా పునఃపరిశీలన ప్రక్రియలో చురుకుగా పాల్గొని, ఎన్నికల యంత్రాంగానికి పూర్తి సహకారం అందించాలని డా. కె. రమాదేవి కోరారు.



కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కుల పంపిణీ

కౌడిపల్లి నవంబర్ 09 ప్రజా జ్యోతి:

మండలం 73 కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు మంజూరి కావడం జరిగింది అని తహసీల్దార్ కృష్ణ తెలిపారు. సోమవారం నర్సాపూర్ లోని సాయి కృష్ణ గార్డెన్ లో రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, నర్సాపూర్ మీూా సునీతా లక్ష్మా రెడ్డి, గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, కలెక్టర్ ప్రతిమా సింగ్ లు చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు పాల్గొన్నారు.



మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి సంబరాలు - అదనపు కలెక్టర్ నగేష్





నవంబర్ 9 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి పండుగ సంబరాల్లో భాగంగా మెదక్ పట్టణంలో పలు ఇందిరా మహిళల్లో దీపావళి సంబరాల్లో పాల్గొన్న మదనపు కలెక్టర్ నగేష్ ఈ సందర్భంగా ఇందులో మిల్ల కుటుంబ సభ్యులతో ఆనందోచాల మధ్య దీపావళి పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన కుటుంబీకులుఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కలెక్టర్ తో పాటు మున్సిపల్ చైర్మన్ కాను రాధిక భూపతి రాజు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మందుకుల గంగాధర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్ భూపతి రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు గాడి రమేష్ సంఘు శ్రీకాంత్ అభిషేక్ నాయకులు, కార్యకర్తలు మహిళలు భారీగా పాల్గొని ఘనంగా దీపావళి సంబరాలు ఇందిరమ్మ ఇళ్లలో జరుపుకోవడం జరిగింది.

మెదక్ పట్టణ అధ్యక్షులు గంగాధర్ -:

ఇందిరమ్మ ఇళ్ల లో దీపావళి సంబరాల్లో భాగంగా మెదక్ పట్టణ అధ్యక్షులు బంధువుల గంగాధర్ మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అలాంటి ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని మళ్లీ కొనసాగించడం అనేది చాలా సంతోషకరమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అలాగే మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావుకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

కార్పొరేట్లకు కోట్లు.. అన్నదాతకు కన్నీళ్లు! ‘చలో కలెక్టరేట్’ను విజయవంతం చేయాలి

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై నిప్పులు చెరిగిన సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్
- వర్షాభావంతో పంటలు ఎండిపోయి రైతులు అల్లాడుతున్నా స్పందించని పాలకులు
- కార్పొరేట్ సంస్థల రుణమాఫీపై ఉన్న శ్రద్ధ రైతులకు నష్టపరిహారం ఇవ్వడంపై లేదా?
- నేడు సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుటమహా ధర్నా
- భారీగా తరలిరావాలని రైతాంగానికి పిలుపు

జహీరాబాద్, నవంబర్ 09(ప్రజా జ్యోతి న్యూస్)

దేశానికి అన్నం పెట్టే రైతన్న సోమ వారం ప్రకృతి కన్నెర్రజేసి కన్నీరు పెడు తుంటే అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయని సీపీఐ తీవ్ర స్థాయిలో మండి పడింది. వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో (జుఎశీ) ప్రభావంతో పంటలు ఎండిపోయి రైతులు తీవ్ర నష్టాల బారిన పడుతున్నా పాలకులకు ఏమాత్రం చీమ కుట్టినట్లు లేకపోవడం అత్యంత దారుణమని సీపీఐ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం జహీరాబాద్ పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కార్పొరేట్లకు ఒక న్యాయం. రైతులకు మరో న్యాయమా? ప్రభుత్వాల కార్పొరేట్ అనుకూల విధానాలను జలాలుద్దీన్ తీవ్రంగా ఎండగట్టారు. దేశంలో బడా కార్పొరేట్ సంస్థలు నష్ట పోయాయని తెలిస్తే చాలు.. రాత్రికి రాత్రే హడావిడిగా స్పందించి వేల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేసే చరిత్ర ఈ ప్రభుత్వాలకు ఉందని విమర్శించారు. కానీ, రేయింబవళ్లు మట్టిలో మిలై దేశానికి తిండి పెట్టే రైతన్న వర్షాలు లేక రోడ్డున పడితే కనీసం పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. బడా బాబులపై ఉన్న ప్రేమ ప్రభుత్వాలకు రైతులపై ఎందుకు లేదని ఆయన సూటిగా ప్రశ్నించారు. చేతికొచ్చిన పంటలు కళ్లెదుటే ఎండిపోయి రైతులు తల్లడిల్లుతుంటే... వారికి ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం ప్రకటించక పోవడం ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానా లకు, కార్పొరేట్ దాస్యానికి నిలువెత్తు అద్దం పడుతోందన్నారు. రైతుల కష్టాలపై ప్రభుత్వా లు మౌనం పాటించడం సిగ్గు చేటన్నారు.

తక్షణమే పరిహారం ఇవ్వాలి.. లేదంటే ఉద్యమమే!

ఎల్‌నినో ప్రభావంతో పంటలు చేజారిపోయి రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నా రని, ప్రభుత్వాలు వెంటనే మొద్దునిద్ర వీడి క్షేత్ర స్థాయిలో నష్టపోయిన రైతులను గుర్తించా లని జలాలుద్దీన్ డిమాండ్ చేశారు. నష్ట పోయిన ప్రతి రైతన్నను ఆదుకుని తగిన నష్టపరిహారం చెల్లించాలన్నారు. లేనిపక్షంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచేలా రాష్ట్రవ్యాప్తంగా రైతాంగ ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రైతుల పక్షాన ప్రభుత్వాలను నిలదీసేందుకు రేపు (మంగళవారం) సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయం ఎదుట తలపెట్టిన ‘చలో కలెక్టరేట్’ మహా ధర్నాకు రైతులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. తక్షణమే పాలకులు స్పందించి రైతులకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.



రేపు కల్వర్‌లో మేట్లకు శిక్షణ కార్యక్రమం ఎంపీడీవో హరి నందన్ రావు

- గ్రామపంచాయతీల్లో నియమితులైన మేట్లు తప్పనిసరిగా హాజరుకావాలి

కల్వర్, నవంబర్ 9, ప్రజాజ్యోతి:

వి బి జి రాం జి కార్యక్రమంలో భాగంగా మంగళవారం (నవంబర్ 10) ఉదయం 11 గంటలకు కల్వర్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మేట్ల శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమానికి ప్రతి గ్రామపంచాయతీలో నియమించబడిన మేట్లు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శులు, సాంకేతిక సహాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తమ తమ గ్రామాల్లోని మేట్లకు ముందస్తుగా సమాచారం అందించి, ప్రతి ఒక్కరూ శిక్షణకు హాజరయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



అనుమతులు లేకుండానే అమ్మకాలా?





● కొనుగోలుదారుల భవిష్యత్తుతో చెలగాటమా? ● మల్కాపూర్‌లో రెండు ప్రైవేట్ వెంచర్ల ఇష్టారాజ్యం.. ● నిబంధనలు ఉల్లంఘిస్తున్నా పట్టించుకోని అధికారులు! ● ప్రాథమిక అనుమతులతోనే ప్లాట్ల విక్రయాలు.. దాదాపు 50 శాతం అమ్మకాలు జరిగినట్లు ఆరోపణలు! ● అనుమతి లేకుండానే ప్రహరీ గోడ నిర్మాణం.. రైతుల వ్యవసాయ భూములకు ముప్పు! ● రెండు నోటీసులకే పరిమితమైన పంచాయతీ కార్యదర్శి.. ● మూడో నోటీసు జారీ చేయకపోవడంపై అనుమానాలు!- ప్రజావాణిలో ఫిర్యాదులు.. పత్రికల్లో కథనాలు.. ● అయినా అధికారుల చర్యలు శూన్యం! ● ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లా?

వెంచర్ యజమానుల పలుకుబడా? జిల్లా కలెక్టర్ స్పందించాలి!





కొండాపూర్ ప్రజా జ్యోతి:

ప్రజల కష్టార్జిత సొమ్ముతో ప్లాట్లు కొనుగోలు చేసే సామాన్యుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారా? నిబంధనలు పాటించాల్సిన ప్రైవేట్ వెంచర్ యజమానులు అనుమతుల విషయంలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా సంబంధిత అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు? ఫిర్యాదులు చేసినా.. పత్రికల్లో కథనాలు ప్రచురించినా.. ప్రజావాణిలో అధికారుల దృష్టికి తీసుకెళ్లినా చర్యలు మాత్రం కనిపించడం లేదు. దీంతో కొండాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామ శివారులో రెండు ప్రైవేట్ వెంచర్ల వ్యవహారం చర్చనీయాంశంగా మారింది.

ప్రాథమిక అనుమతులతోనే ప్లాట్ల విక్రయాలు!

మల్కాపూర్ గ్రామ శివారులోని రెండు ప్రైవేట్ వెంచర్లలో హెచ్‌ఎండిఏ నుంచి ప్రాథమిక అనుమతులు మాత్రమే ఉన్నప్పటికీ పూర్తిస్థాయి అనుమతులు రాకముందే పనులు కొనసాగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. మరో వెంచర్‌లో బ్రోచర్లు సిద్ధం చేసి ప్లాట్ల విక్రయాలు చేపట్టగా ఇప్పటికే దాదాపు 50 శాతం ప్లాట్లు విక్రయించినట్లు స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. అన్ని అనుమతులు పొందకుండానే ప్లాట్లు విక్రయిస్తున్నట్లయితే రేపు కొనుగోలుదారులకు ఎదురయ్యే సమస్యలకు బాధ్యత ఎవరిది? వారి కష్టార్జిత సొమ్ముకు భరోసా ఎవరు ఇస్తారు? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

అనుమతి లేకుండానే ప్రహరీ గోడ నిర్మాణం!

మరో వెంచర్ చుట్టూ అవసరమైన అనుమతులు లేకుండానే ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టి దాదాపు పూర్తి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. చుట్టుపక్కల రైతుల వ్యవసాయ భూములు ఉండటంతో ప్రహరీ గోడ నిర్మాణం వల్ల భవిష్యత్తులో రైతులకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణ అనుమతులు, స్థల హద్దులు, సంబంధిత నిబంధనలను పరిశీలించాల్సిన అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

రెండు నోటీసులకే పరిమితమైన పంచాయతీ కార్యదర్శి!

వెంచర్లలో జరుగుతున్న నిర్మాణాలపై ఫిర్యాదులు అందడంతో పంచాయతీ కార్యదర్శి రెండు నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. అయితే నోటీసులు జారీ చేసిన తర్వాత కూడా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. అలాంటప్పుడు తదుపరి చర్యలు ఎందుకు తీసుకోలేదు? మూడో నోటీసు ఎందుకు జారీ చేయలేదు? నిర్మాణాలను నిలిపివేసే అధికారం ఉన్నప్పటికీ ఎందుకు వెనుకడుగు వేస్తున్నారు? అన్న ప్రశ్నలు గ్రామస్థుల నుంచి వినిపిస్తున్నాయి. నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటే నిబంధనల ఉల్లంఘనలకు అడ్డుకట్ట పడుతుందా?

ప్రజావాణి ఫిర్యాదులు.. పత్రికా కథనాలు బేఖాతరు!

ఈ వ్యవహారంపై గతంలోనే వివిధ వార్తాపత్రికల్లో కథనాలు ప్రచురితమైనప్పటికీ అధికారుల్లో చలనం కనిపించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజావాణిలో ఫిర్యాదులు చేసినా ఫలితం లేకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి, జిల్లా స్థాయి అధికారుల వరకు విషయం తెలిసినా నిర్మాణ పనులు కొనసాగుతుండటంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లా? అధికారుల నిర్లక్ష్యమా?

నిబంధనలకు విరుద్ధంగా పనులు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నప్పటికీ అధికారులు ఎందుకు కఠిన చర్యలు తీసుకోవడం లేదు? వెంచర్ యజమానుల పలుకుబడికి అధికారులు తలొగ్గుతున్నారా? ప్రజాప్రతినిధుల నుంచి ఒత్తిళ్లు ఉన్నాయా? లేక అధికారుల నిర్లక్ష్యమే కారణమా? అన్న చర్చ స్థానికంగా జోరందుకుంది. ఈ ప్రశ్నలకు సంబంధిత అధికారులు బహిరంగంగా సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

జిల్లా కలెక్టర్ ఇప్పటికైనా స్పందించాలి!

మల్కాపూర్ గ్రామ శివారులోని రెండు వెంచర్లపై జిల్లా కలెక్టర్ తక్షణమే విచారణకు ఆదేశించాలని గ్రామస్థులు కోరుతున్నారు. హెచ్‌ఎండిఏ నుంచి పొందిన అనుమతులు, పంచాయతీ అనుమతులు, ప్రహరీ గోడ నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, ప్లాట్ల విక్రయాల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి. నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు తేలితే వెంచర్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు అనుమతులు లేని నిర్మాణ పనులను నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఫిర్యాదులు అందినా చర్యలు తీసుకోని అధికారుల బాధ్యతను కూడా నిర్ధారించాలని కోరుతున్నారు.అనుమతులు లేకుండా ప్లాట్లు అమ్మితే కొనుగోలుదారుల పరిస్థితి ఏమిటి? అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులే మౌనం వహిస్తే సామాన్య ప్రజలకు న్యాయం చేసేది ఎవరు? ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం మేల్కొని చర్యలు తీసుకుంటుందా? లేక అక్రమాలపై ఆరోపణలు కొనసాగుతున్నా అధికారుల మౌనం ఇలాగే కొనసాగుతుందా? అన్నది వేచి చూడాల్సిందే!

దీపావళి లక్ష్మి పూజలో పాల్గొన్నా ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై. నరోత్తం

జహీరాబాద్, నవంబర్ 09(ప్రజా జ్యోతి న్యూస్)

పట్టణం సుభాష్ గంజ్ లో ఆర్. వీరేషం శ్రీ లక్ష్మి శ్రీనివాస ట్రేడర్స్ లో జరిగిన దీపావళి లక్ష్మి పూజలో ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై.నరోత్తం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చెడుపై మంచి సాధించిన విజయానికి, చీకటిపై వెలుగు ప్రసరించిన శుభసందర్భానికి ప్రతీక దీపావళి.ప్రతి దీపం ఒక ఆశకు వెలుగు నివ్వాలి. ప్రతి ఇల్లు ఆనందంతో కళకళ లాడాలనీ ప్రతి హృదయం ప్రేమ, శాంతి, సంతోషా లతో నిండాలని ఈ పర్వదినం మనలో ఆశావ హదృక్పథాన్ని, ఆత్మ విశ్వాసాన్ని నింపి,సరికొత్త సంకల్పాలతో విజయ పథంలో ముందుకు సాగే స్ఫూర్తినివ్వాలనీ అన్నారు. మీకు, మీ కుటుంబ సభ్యులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజల్లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నామా రవి కిరణ్, గోపిరాజ్, యం. మల్లేశం, చెంగల్ జైపాల్, యం.డి. సలీమ్, రాహుల్, రోహిత్, రోహణ్, యండి. మాజీద్, తదితరులు పాల్గొన్నారు.



ప్రజా పాలనే లక్ష్యం ప్రజల సంక్షేమమే ధ్యేయం

స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

నర్సాపూర్ 9నవంబర్ (ప్రజాజ్యోతి)

మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి,రాష్ట్ర కార్మిక, ఉపాధి,శిక్షణ,కర్మాగారాలు మరియు గనుల శాఖ మంత్రి శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి నర్సాపూర్







నియోజకవర్గ పర్యటనలో మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీమతి చిలుముల సుహాసిని రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నర్సాపూర్ మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో పశువైద్య ఆరోగ్య శిబిరం, తుల్జారాంపేటలో గ్రామపంచాయతీ భవన ప్రారంభోత్సవం,నర్సాపూర్ పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.తెలంగాణలో ప్రజా ప్రభుత్వం అంటే ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగించడం.గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తోంది.మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి ద్వారా ఉచిత విద్యుత్, రైతులకు రైతు భరోసా, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్ల ద్వారా పేదలకు సొంతింటి కల సాకారం చేసే ప్రయత్నం, సన్నబియ్యం పంపిణీ,ఆరోగ్యశ్రీ వంటి పథకాల ద్వారా వివిధ వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, విద్య,వైద్యం,వ్యవసాయం, యువతకు ఉపాధి, మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ తెలంగాణ అభివృద్ధి ప్రయాణాన్ని కొనసాగిస్తోంది.అధికారం అనేది చేరాలని ఆకాంక్షిస్తున్నాం.

మెగా రైతుమేళాకు కల్హేర్ మండలం నుంచి భారీగా తరలిన రైతులు

రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడమే లక్ష్యం

కల్హేర్, నవంబర్ 9, ప్రజాజ్యోతి:

కొడంగల్‌లో నిర్వహిస్తున్న మెగా రైతుమేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పో--2026లో పాల్గొనేందుకు కల్హేర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక మార్పులు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, అధునాతన సాగు పద్ధతులపై అవగాహన పెంపొందించుకోవాలనే ఉద్దేశంతో రైతులు ఉత్సాహంగా మేళాకు బయలుదేరారు.ఈ సందర్భంగా మహాదేవపల్లి గ్రామ సర్పంచ్ లక్ష్మి పోచయ్య, మార్డి గ్రామ సర్పంచ్ ఎన్నం విజయలక్ష్మి రవీందర్ రెడ్డి జెండా ఊపి రైతులతో బయలుదేరిన వాహనాలను ప్రారంభించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి రైతులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ముందుకు రావడం విశేషం.రైతులకు వ్యవసాయంపై మరింత అవగాహన కల్పించడం, సంప్రదాయ సాగు విధానాలకు ప్రత్యామ్నాయంగా ఆధునిక పద్ధతులను పరిచయం చేయడం, తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించే మార్గాలను తెలియజేయడం ఈ మెగా రైతుమేళా ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు పేర్కొన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ, నూతన వంగడాలు, ఆధునిక సాగు పరికరాలు, నీటి పొదుపు పద్ధతులు, పంటల యాజమాన్యం, మార్కెటింగ్ విధానాలు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించే అవకాశం ఉందని తెలిపారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం అమలు చేస్తున్న నూతన విధానాలు, పథకాలు, మార్గదర్శకాలపై రైతులకు శిక్షణతో పాటు అవగాహన కల్పించనున్నట్లు వివరించారు. వ్యవసాయ రంగంలో వస్తున్న సాంకేతిక మార్పులను రైతులు స్వయంగా తెలుసుకొని, తమ పొలాల్లో వాటిని అనుసరించడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు మెరుగైన దిగుబడులు సాధించేందుకు ఈ మేళా దోహదపడుతుందని పేర్కొన్నారు.ప్రస్తుత వాతావరణ మార్పులు, సాగునీటి కొరత, పెరుగుతున్న పెట్టుబడి ఖర్చులు వంటి సవాళ్లను ఎదుర్కొంటున్న రైతులకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పలువురు అభిప్రాయపడ్డారు. రైతులు మేళాలో ప్రదర్శించే ఆధునిక వ్యవసాయ పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానం, నిపుణుల సూచనలను పరిశీలించి, తమ వ్యవసాయానికి అనుగుణమైన మెరుగైన పద్ధతులను అవలంబించాలని సూచించారు. కల్హేర్ మండలం







నుంచి రైతులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లడం పట్ల స్థానిక ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. రైతులు ఆధునిక వ్యవసాయ విధానాలపై అవగాహన పెంపొందించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు మెగా రైతుమేళా ఎంతగానో ఉపయోగపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

మార్డీలో ఇందిరమ్మ ఇళ్లి లబ్ధిదారులతో ఆత్మీయ దీపావళి వేడుకలు

లబ్ధిదారులతో కలిసి పండుగ సంబరాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

కల్హేర్, నవంబర్ 9, ప్రజాజ్యోతి:

కల్హేర్ మండలంలోని మార్డీ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు దీపావళి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆత్మీయ వాతావరణం నెలకొనగా, లబ్ధిదారులతో కలిసి నాయకులు పండుగ సంబరాల్లో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారితో ఆప్యాయంగా ముచ్చటించారు. ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇళ్ల ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కల సాకారమవడం సంతోషకరమని నాయకులు పేర్కొన్నారు. సొంతింటిలో దీపావళి పండుగను జరుపుకోవడం లబ్ధిదారుల కుటుంబాల్లో మరింత ఆనందాన్ని నింపిందన్నారు. ఇళ్లలో వెలిగిన దీపాల కాంతులతో పాటు లబ్ధిదారుల ముఖాల్లో కనిపించిన చిరునవ్వులు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో మార్డీ గ్రామ సర్పంచ్ ఎన్నం విజయలక్ష్మి రవీందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్నం నర్సింహారెడ్డి,. వై జితేందర్ రెడ్డి, సంగారెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పాల్గొని దీపావళి వేడుకలను హర్షోల్లాసాల మధ్య జరుపుకున్నారు.





కల్హేర్ మండలం లోని బీబీపేట్ గ్రామం లో సబ్ కలెక్టర్ ఉమ హారతి పర్యటన

నల్లవాగు డి-4 కాలువను పరిశీలించి అధికారులకు పలు సూచనలు



కల్హేర్, నవంబర్ 9, ప్రజాజ్యోతి:

కల్హేర్ మండలంలోని బీబీపేట గ్రామంలో సబ్ కలెక్టర్ ఉమ హారతి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ పరిధిలోని నల్లవాగు డి-4 కెనాల్‌ను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కాలువల నిర్వహణ, నీటి సరఫరా, కాలువల పరిస్థితిపై నీటిపారుదల శాఖ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాలువల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా, రైతులకు సాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం గ్రామంలో పారిశుధ్య పనులను పరిశీలించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరచడంతో పాటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ పర్యటనలో నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి, సీఐ వెంకట్ రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్, సిర్గాపూర్ ఎస్సై మహేష్‌తో పాటు నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

సదాశివపేటలో చైన్ స్నాచింగ్ కలకలం!

జిరాక్స్ షాపులో మహిళను మాటల్లో పెట్టి పుస్తెలతాడు అపహరణ

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి :

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో చైన్ స్నాచింగ్ ఘటన కలకలం రేపింది. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎదుట ఉన్న ఓ జిరాక్స్ షాపులోకి వచ్చిన దొంగలు.. ఓ మహిళను మాటల్లో పెట్టి అదును చూసి ఆమె మెడలోని పుస్తెలతాడును తెంపుకెళ్లారు. మహిళ మెడలో సుమారు నాలుగు తులాల పుస్తెలతాడు ఉండగా, దొంగలు దానిని తెంపేందుకు ప్రయత్నించిన సమయంలో మహిళ తాడును గట్టిగా పట్టుకోవడంతో అది సగానికి తెగిపోయింది. దీంతో దాదాపు రెండు తులాల పుస్తెలతాడును దొంగలు అపహరించుకెళ్లినట్లు సమాచారం. ఈ ఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పట్టణంలో చైన్ స్నాచింగ్ ఘటనతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.





మతసామరస్యానికి ప్రతీకగా ముస్లింల ఆధ్వర్యంలో దీపావళి వేడుకలు!

కులమతాలకు అతీతంగా వెంకట కాజా దర్గాలో ప్రత్యేక పూజలు..

విద్యుద్దీపాలు, మట్టి ప్రమిదలతో దర్గా అలంకరణ



కల్హేర్, నవంబర్ 9, ప్రజాజ్యోతి:

కులమతాలకు అతీతంగా మతసామరస్యం, సోదరభావం వెల్లివిరిసేలా వట్టిపల్లి మండల కేంద్రంలోని వెంకట కాజా దర్గాలో ముస్లింల ఆధ్వర్యంలో దీపావళి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు విద్యుద్దీపాలు, మట్టి ప్రమిదలతో దర్గాను అందంగా అలంకరించారు.ఈ సందర్భంగా దర్గా పరిసరాలు దీపకాంతులతో వెలుగులు విరజిమ్మగా, డప్పు చప్పుళ్లు, భక్తుల సందడితో పండుగ వాతావరణం నెలకొంది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సాష్టాంగ నమస్కారాలు చేస్తూ తమ భక్తిశ్రద్ధలను చాటుకున్నారు. మండల కల్హేర్ కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో వెంకట కాజా దర్గాకు చెందిన వందలాది మంది శిష్యులు, భక్తులు ఉన్నారు. ప్రధాన శిష్యుడైన చిస్తీ నేతృత్వంలో పలు గ్రామాలకు చెందిన భక్త శిష్య బృందం ఈ దీపావళి వేడుకలను నిర్వహించింది. వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.మతాలు వేరైనా మనుషులంతా ఒక్కటేనని, పండుగలు పరస్పర ప్రేమాభిమానాలు, ఐక్యతకు ప్రతీకలని ఈ వేడుకలు చాటిచెప్పాయి. హిందూ, ముస్లింలు కలిసి పండుగను నిర్వహించడం ద్వారా మతసామరస్యం, సర్వమత సమానత్వానికి వెంకట కాజా దర్గా వేడుకలు నిలువుటద్దంగా నిలిచాయి. ఈ వేడుకలు స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

బిజిలి పూర్...గ్రామంలో ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన చంద్రశేఖర్



ప్రజా జ్యోతి/ నవంబర్ 9

సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి మండలశే బిజిలి పూరశీగ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యం విక్రయించాలని ఏపీఎం మానెమ్మతెలిపారు. దాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో అమ్మాలని రైతులకు వివరించిన సర్పంచ్ నాగమణి నర్సింలుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకుడు అరవింద్, శంకర్, కుమార్, భాగేష్, లింగం, నర్సింలు, బస్వరాజ్, వీరేశం,శ్రీనివాస్,దొడ్ల సంగమేశ్వర్, మల్లేశా సంగమేశ్వర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.